సద్గురు సదనంలో వేదశాస్త్ర ప్రవర్ధక సభ, చతుర్వేద పరీక్షలు

చేర్యాల, సెప్టెంబర్17: చేర్యాల పట్టణంలోని శృంగేరినగర్‌లోని సద్గురు సదనంలో దక్షిణామ్నాయ శారద శృంగేరి జగద్గురువుల ఆశీర్వనుగ్రహంతో వేదశాస్త్ర ప్రవర్ధక సభతో పాటు చతుర్వేద పరీక్షలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహ వచనము, సహస్రమోదక గణపతి హవనం, గాయత్రి హవనం, ఉదయం 9-30 గంటల నుంచి సాయంత్రం 4-30గంటల వరకు చతుర్వేద పరీక్షలు నిర్వహించారు. సాయంత్రం నామ సంకీర్తన(భజనలు) వేదభాష్యముపై వేదపండితులు ప్రవచనములు చేశారు. ఈ నెల 19వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగనున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వేద విద్యార్థులు, పరీక్షా అధికారులు, పండితులు హాజరయ్యారు. సభాధ్యక్షుడు రాధాకృష్ణశర్మ, కోశాధికారి రవిచంద్రశర్మ, కార్యదర్శులు రాఘవశర్మ, చుంచనకోట లలితామతిశర్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, సెప్టెంబర్ 17 : మండలంలోని శభాష్‌గూడెంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం గ్రామ కార్యదర్శి గంధాల బాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజుకు వినతి పత్రం అందజేశారు. దాసరి కనకయ్య, దన్ల రమేశ్, దన్ల కొమురయ్య, వుల్లంపల్లి కొమురయ్య, బొడ్డు ప్రకాశ్, మ్యారబోయిన రాజు, బొడ్డు నాగేశ్ పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌గా ఉమ్మడి మెదక్ జట్టు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ (అండర్-15) బాల బాలికల చాంపియన్ షిప్ టోర్నమెంట్ నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర జట్టు క్రీడాకారులు ప్రతిభ కనబర్చి బాల్‌బ్యాడ్మింటన్ తెలంగాణ చాంపియన్‌గా ఉమ్మడి మెదక్ జిల్లాను నిలిపారు. బాలికల జట్టు మూడో స్థానంలో నిలించింది. ఈ సందర్భం గా మంగళవారం తెలంగాణ చాంపియన్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా కారులను ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం బైరయ్య, ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ, అధ్యక్ష, ఉపాధ్యక్షులు క్రీడా కారులను అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పాషా, శరణప్ప ప్రోత్సాహన్ని అందించారు.

శ్రమదానం చేయాలి

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 17: పరిసరాల పరిశుభ్రతకోసం ప్రతి వారం రెండుగంటలపాటు శ్రమదానం చేయాలని వైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారుల చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు వైస్‌చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు నళినిదేవి, స్వర్ణలత, రవి, హరీశ్, శ్రీనివాస్, కల్పన, సుప్రజ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మున్సిపల్ అధికారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

కుకునూరుపల్లిలో..

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 17 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఉమ్మడి కొండపాక విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌చారి విశ్వకర్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. విశ్వకర్మ సంఘం నాయకులు నర్సింహాచారి, లక్ష్మణ్, వెంకటేశం, లక్ష్మీనర్సయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, సెప్టెంబర్ 17: హుస్నాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హుస్నాబాద్‌లోని గాంధీచౌక్‌లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర నేతలు తిరుమల, స్వరూప, శంకర్, గోపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, నాగార్జున్, భూశంకరాచారి, అరుణ్, రవి, అనంతస్వామి, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 17 : ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని మిరుదొడ్డి ఎంపీడీవో గంగుల గణేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగం గా మిరుదొడ్డి జడ్పీ పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటి నీరు పోశారు.

మద్దూరు, రేబర్తి గ్రామాల్లో ..

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్17: సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మద్దూరు ఎంపీడీవో రా మ్మోహన్ అన్నారు. మద్దూరు, రేబర్తి గ్రామాల్లో జరిగిన వీధులను శుభ్రం చేయడంతో పా టు మొక్కలు నాటారు. ఎంపీవో వీరస్వామి, ఈసీ పరశురాములు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాధవ్‌జాదవ్, పం చాయతీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పీర్లపల్లిలో..

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 17: మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం అని మండల ప్రత్యేకాధికారి వినయ్‌కుమార్,ఎంపీడీవో యాదగిరి అన్నారు. మండలంలోని పీర్లపల్లిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి వారు మొక్కలు నాటారు. నాయకులు రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో ఖాజామోహినొద్దిన్, సెక్రటరీ పాల్గొన్నారు.

రైతులకు పారదర్శక సేవలందించాలి: డీసీవో

ములుగు, సెప్టెంబర్ 17 : సహకార సంఘాల్లో రైతులకు పారదర్శకంగా సేవలందించాలని జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ములుగులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేసి రైతులకు ఈ గవర్నెన్స్ సేవలందించాలని సూచించారు. ఆయన వెంట సీనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రమేశ్‌బాబు, పీఏసీఎస్ సిబ్బంది స్వరూప, అశోక్ ఉన్నారు.

బిడ్జి నిర్మాణం చేపట్టాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 17 : ఐనాపూర్ నుంచి రాంసాగర్ వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఐనాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు చెరుకు రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన రైతులతో కలిసి ఐనాపూర్ పెద్ద చెరువు సమీపంలోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐనాపూర్ రైతులు 50 శాతం మంది నిత్యం ఈ దారి గుండానే పొలాలకు రాకపోకలు సాగించడమే కాక రాంగసార్, పెద్దరాజుపేట గ్రామాలకు వెళ్తారని, వాగులో నీరు వచ్చినప్పుడు అవతలి వైపు వెళ్లాలంటే కొమురవెల్లి మీదుగా సుమారు 8 కిలో మీటర్లు తిరిగిపోవాల్సి వస్తుందని వాపోయారు. నాయకులు కాయిత మోహన్‌రెడ్డి, దండు నర్సింహులు, ఏర్పుల కనకయ్య, కొమ్ములాములు, ఏర్పుల గోపాల్, దండు రవి, బొమ్మకంటి స్వామి, కొమ్ముకనకయ్య, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఎన్నిక

గజ్వేల్, సెప్టెంబర్ 17: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో జేఏసీ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా జక్కుల నర్సింహులు, వైస్ చైర్మన్‌గా శంకర్, కన్వీనర్‌గా రాజయ్య, కో కన్వీనర్‌గా పద్మ, ప్రచార కార్యదర్శిగా నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బీఆర్‌రెడ్డి, క్యాషియర్‌గా నరేందర్, ముఖ్య సలహాదారులుగా అంబదాస్, ఎల్లాగౌడ్, ముఖ్యసభ్యులుగా ఏసు, శ్రీధర్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, గపూర్, కుమార్‌ను ఎన్నుకున్నారు.

శివాలయానికి రూ.5.50లక్షల విరాళం

హుస్నాబాద్, సెప్టెంబర్ 17: హుస్నాబాద్ పట్టణంలోని భవానీ సహిత కాశీమరకత లింగేశ్వర ఆలయానికి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బొజ్జరాజు లక్ష్మీకాంతరావు కుమారుడు బొప్పరాజు రాజేశ్వర్‌రావు రూ.5.50లక్షల విరాళాన్ని ప్రకటించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అయిలేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆలయం ముందు భాగంలో షెడ్డు నిర్మాణం కోసం ఈ విరాళం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విరాళం ఇచ్చిన రాజేశ్వర్‌రావుకు ఆలయ కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలయం ఆవరణలో షెడ్డు నిర్మాణం స్థలాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి మంగళవారం పరిశీలించారు. స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పండిల్ల శంకర్, కౌన్సిలర్ వల్లపు రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై నిరసన వెల్లువ

- సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు
- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన నేతలు

హైదరాబాద్‌లో సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ నిరసన వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ వాదులు రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు.

– సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, సెప్టెంబర్ 17

గజ్వేల్: తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

మద్దూరు(ధూళిమిట్ట): ధూళిమిట్టలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేట: గోపూలాపూర్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట: బక్రిచెప్యాలలో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చేర్యాల: చేర్యాల పట్టణంలో తెలంగాణ తల్లివిగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి: ఐనాపూర్‌లో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోహెడ: తంగళ్లపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నంగునూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట పట్టణంలోని మెదక్‌రోడ్డులో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక: దుబ్బాకలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చిన్నకోడూరులో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వాడవాడలా 'ప్రజాపాలన'

సిద్దిపేట కలెక్టరేట్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్వాల్, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి తదితరులు

సిద్దిపేట: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రాజనర్సు

గజ్వేల్: జాతీయ జెండావిష్కరణ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

హుస్నాబాద్: హుస్నాబాద్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీవో రామ్మూర్తి

దుబ్బాక: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి



చేర్యాల: జాతీయజెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి

'కూటిగల్ అమరవీరులకు' నివాళి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్17: రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన కూటిగల్ అమరవీరులకు గ్రామస్తులు మంగళవారం నివాళులర్పించారు. గ్రామంలోని తూటల మర్రి వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ప్రాణత్యాగాలు చేసిన అమరులను గ్రామస్తులు స్మరించుకున్నారు.గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద గ్రామస్తులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆరె సాయిలు, శ్రీరాముల సత్తయ్య, పాకాల హరిభూషన్, పాకాల వెంకన్న, సిరిగిరి ఉప్పలయ్య, సిరిమల్ల సత్తయ్య, దాసారం బాలకృష్ణ, సిరిమల్ల శ్రీనివాస్, ఆరె ఎలేందర్, భూర్గు సుధాకర్, శ్రీరాముల ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

కూటిగల్‌లో అమరవీరులకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

వైభవంగా అనంతపద్మనాభస్వామి కల్యాణం

రాయపోల్ సెప్టెంబర్ 17 : రాయపోల్ మండలం ఎల్కల్‌లో మంగళవారం అనంత పద్మనాభస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానంచేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకుడు అట్ల రామకృష్ణారెడ్డి, గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు ఎమ్మెల్యేని సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, మాజీ జడ్పీటీసీ యాదగిరి, గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్యామలాకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు రాజిరెడ్డి,జిల్లా నాయకుడు కల్లూరి శ్రీనివాస్, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్కల్‌లో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అలయ కమిటీ నిర్వాహకులు

చిరుధాన్యాలు, ఆకుకూరలతో సంపూర్ణ పోషకాహారం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 17 : చిరుధాన్యాలు సహజ సిద్ధంగా లభించే ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాహారాలు అందుతాయని ఐసీడీఎస్ ఏసీడీపీవో ఛాయాదేవి అన్నారు. మంగళవార మండలంలోని తడ్క పల్లిలో సెక్టార్ లెవెల్ పోషణ మాసోత్సవంలో ఆమె పాల్గొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులకు పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, నిర్మల పాల్గొన్నారు.

పోషక ఆహారంపై అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో ఛాయాదేవి

గంగమ్మ ఒడికి గణనాథులు

మద్దూరులో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకువెళ్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డిలో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

సిద్దిపేట: కోమటి చెరువు వద్ద బ్యాండ్ మేళాలతో సందడి

సిద్దిపేట: కోమటి చెరువులో వినాయకుల నిమజ్జనం

ఉద్బవ్-24 వార్షికోత్సవం

సిద్దిపేట,సెప్టెంబర్17: సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్బవ్-24 వార్షికోత్సవాన్ని 2020 బ్యాచ్‌కు చెందిన వైద్య విద్యార్థులు నిర్వహించారు. మంగళవారం ట్రనేడిషనల్ డేలో భాగంగా రంగోలీ, మెహందీ, కైట్ ఫెస్టివల్, ఫేస్ పెయింటింగ్, సాయంత్రం ర్యాప్ వాక్, కుండల పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. రకరకాల ఆకృతులను మొహంపై పెయింటింగ్ వేసుకొని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీ ల్లో పాల్గొన్న వారిలో ముగ్గురికి ఎంపిక చేశారు. ఈ నెల18న గ్లార్ నైట్‌లో భాగంగా సినిమాలు, ఇతర షాట్‌ఫిలింలోని సన్నివేశాలను రీక్రియట్ చేసి తమలో ఉన్న నటనా కౌశల్యాన్ని ప్రదర్శించనున్నారు.

వాటర్ ఫిల్టర్ అందజేత

గజ్వేల్, సెప్టెంబర్ 17: మండలంలోని బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలకు బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెలిమేటి రాజు వాటర్ ఫిల్టర్‌ను మంగళవారం బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నాయకులు అబ్దుల్, కిశోర్ పాల్గొన్నారు.

రైతులను ముంచిన సీఎం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 17 : రైతులందరికీ పంటరుణమాఫీ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి నట్టేట ముంచాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మిరుదొడ్డిలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మిరుదొడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజు, బాల్ నర్సయ్య, ఏఎంసీ మాజీ చైర్మ న్ సత్యనారాయణ, నాయకులు లింగం, మల్లయ్య, ఐలయ్య, హైమద్, కిష్టయ్య, బాబు, కుమార్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 17 : కుకునూరుపల్లి మండలం మంగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులకు మంగళవారం మంగోల్ మాజీ సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు త్వరలోనే స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తానన్నారు.

ఓజోన్ సంరక్షణ అందరి బాధ్యత

గజ్వేల్, సెప్టెంబర్ 17: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని మంగళవారం జరుపుకొన్నారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అలివేలు ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణపతిరావు ఓజోన్‌పొర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.

నేరస్తుడికి ఏడాది జైలు శిక్ష

గజ్వేల్, సెప్టెంబర్ 17: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన కేసులో నేరస్తుడు అంబులెన్స్ డ్రైవర్ నేతి సంతోష్ గౌడ్‌కు సిద్దిపేట ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి స్వాతిరెడ్డి ఏడాది జైలు శిక్ష విధించినట్లు సీఐ సైదా తెలిపారు. 2020లో మండల పరిధిలోని జాలిగామలో నడుచుకుంటూ వెళ్తున్న గంగాల పోచయ్యను ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పట్లో కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను రిమాండ్‌కు తరలించారు. మంగళవారం కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నేరస్తుడికి జైలు శిక్ష విధించారు. ఈ కేసులో శిక్ష పడడానికి ఏపీపీ కోమలత తన వాదనలు వినిపించారు. కేసులో హెడ్ కానిస్టేబుల్ లోకేశ్వర్, కానిస్టేబుళ్లు దేవేందర్, అభిలాష్, వెంకన్న కీలక పాత్ర వహించారు. కేసులో కీలక పాత్ర వహించిన ఏపీపీ, పోలీస్ సిబ్బందిని అభినందించనట్లు సీఐ సైదా తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

గజ్వేల్, సెప్టెంబర్ 17: గజ్వేల్ పట్టణంలో ఈ నెల 19న టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ కోరారు. మంగళవారం ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

గణపయ్యకు 108 రకాల నైవేద్యాలు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 17 : సిద్దిపేట మోహినీపుర వీధిలో పద్మ ప్రసన్నాంజనేయ ట్రస్ట్ వారు నేలకొల్పిన గణపయ్యకు మంగళవారం భక్తులు 108 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.